RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

మన జీవితంలో
ఏదీ శాశ్వతం కాదు
జరిగిన దాని గురించి
బాధ పడుతూ
కాలాన్ని వృధా చేయకు
రాత్రి పోయి పగలు వచ్చినట్లు
నీకు మంచి రోజులు వస్తాయి

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 204
గురువారం, జూలై 09, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## కేసీఆర్ కు రేవంత్ ఓపెన్ ఆఫర్

### ఇలా చేస్తే, మూడేళ్లు మీకే అప్పగిస్తాం..!!

హైదరాబాద్, జులై 8:తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ వ్యూహం మార్చారు. తన పార్టీ నేతలను అప్రమత్తం చేస్తూనే... ప్రత్యర్థి పార్టీల పై గురి పెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైనా బీఆర్ఎస్ నేతలను మరోసారి టార్గెట్ చేసారు. తాజాగా కేటీ ఆర్ చేసిన వ్యాఖ్యలకు స్పందనగా సీఎం రేవంత్ ఇదే అంశం పై మాజీ సీఎం కేసీఆర్ కు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. అసెంబ్లీకి వచ్చి ప్రాజెక్టు పైన కన్వీన్స్ చేస్తూ మూడేళు బ్యారేజ్ లు అప్పగిస్తానని ప్రకటించారు. దీంతో, ఇప్పుడు కేసీఆర్ స్ప ందన ఏంటనేది ఆసక్తి కరంగా మారుతో ంది .బీఆర్ఎస్ నేతల పైన సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు త్రయం ఆర్థిక ఉగ్రవాదులని వ్యాఖ్యానించారు. బీఆ ర్ఎస్ హాయంలో రూ. 8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. రూ. 38 వేల కోట్లతో పూర్తికావాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 1.21 లక్షల కోట్లకు




చేర్చారని విమర్శించారు. రూ. 1.02 లక్షల కోట్ల చెల్లింపులు చేసిన తర్వాత ప్రారంభించిన మూడేళ్లలోనే ఆ ప్రాజెక్టు కూలేశ్వరంగా మారిందని చెప్పు కొచ్చారు.కాళేశ్వరంపై చర్చ పెట్టాలని కోరుతూ కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. తనకు ఎందుకు బ్యారేజీలు అప్పగించాలో కేసీఆర్ సభకు చెప్పి మెప్పించగలిగితే 3 బ్యారేజీలను ఆయనకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వారం రోజులు కాదు, మూడేళ్లు అప్పగిస్తామని, ఎల్ అండ్ టీతో పాటు ఇతర కాంట్రాక్టర్లను తొలగించి, మేజర్ కాంట్రాక్టర్ కింద కేసీఆర్‌కు బ్యారేజీలు అప్పగిస్తామని ప్రకటి ంచారు.కేసీఆర్ స్పందిస్తారా.. కాంట్రాక్టర్లను 60సీ కింద టర్మినేట్ చేసి బ్యారేజీలు అప్పగిస్తామని, కేసీఆర్ తనకు కావాల్సిన వాళ్ల ఒదర్నీ పెట్టుకొని పని చేయాలని సవాల్ విసిరారు. కేసీఆర్ వాదనలో బలం ఉంటే, ఏ తప్పుకు పాల్పడకపోతే సభకు రావాల న్నారు. ఉభయ సభల సంయుక్త సమావేశం పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి ప్రకటించారు. సాగునీటి నిపుణులను, అడ్వకేట్ జనరల్‌ను సభలోకి పిలిచి మరీ చర్చ పెడదామన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులు వినియోగిస్తున్నామని. సచివాలయాన్ని కూడా వాడుకుంటున్నామని, ఆయన పథకాలన్నీ కొనసాగిస్తున్నామని చెప్పారు.

### తెలంగాణలో పెట్టుబడులకు కెనడా ఆసక్తి..

## సీఎం రేవంత్‌తో హైకమిషనర్ భేటీ



హైదరాబాద్, జులై 8 : కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు.హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు.

## కొత్త కేటాయింపు కాదు'..

### తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ

హైదరాబాద్, జులై 8: సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు( బుధవారం) మీడియాతో మాట్లాడుతూ..



2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయి ంచిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని..

### ఆ ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం..

## సీఎం రేవంత్‌కు హరీశ్ సవాల్

హైదరాబాద్, జులై 8: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని





### ఆ మంత్రుల పై రేవంత్

## డిసైడ్ అయ్యారా..!?

హైదరాబాద్, జులై 8:తెలంగాణలో కొందరు మంత్రుల తీరు పార్టీకి సమస్యగా మారుతోంది.




తమ శాఖల నిర్వహణ కంటే వివాదాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే అభి ప్రాయం వినిపిస్తోంది. వారిలో ఇద్దరి విష యంలో ఇప్పటి కే పార్టీ అధినాయకత్వం ఆగ్ర హంగా ఉంది. మరి కొంత సమయం ఇచ్చి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన చేసింది. అ యినా, వారిలో మార్పు కనిపించటం లేదనే అభిప్రాయం పార్టీ లో వినిపిస్తోంది. దీంతో.. వారిని ఇక ఉపేక్షించకుండా చర్యలకు సీఎం రేవంత్ సమాయత్తం అవుతున్నట్లు పార్టీలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోందిరేవంత్ కేబినెట్ లో కొందరి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. కేబినెట్‌లో సీనియర్లుగా చెప్పుకొనే వారు తోచింది తాము చేసుకుంటూ పోతుండటంతో అనేక సమస్యలు వస్తున్నాయి. కేబినెట్ లోని మంత్రుల తీరు కారణంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో పడుతోందనే వాదన బలంగా వినిపి స్తోంది. పలు కేబినెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ క్లాస్ తీసుకున్నా వారిలో మార్పు రావటం లేదు. అంతర్గతంగా చర్చించాల్సిన అంశాల పైన ఓపెన్ గా ఆగ్రహం వ్యక్తం చేయటం.. కేబినెట్ సమావేశాలకు దూరంగా ఉండటం.. సీఎం నిర్ణయాలను తప్పుబట్టే విధంగా వ్యాఖ్యలు చేయటం వంటివి సమస్యగా మారుతున్నాయి.

## ఇరాన్‌తో టైమ్ వేస్ట్..

### సీజ్‌ఫైర్ ఇంతటితో ముగిసింది..

#### డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు




అమెరికా : ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందా? అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. ఈ తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో మరింత గందరగోళం నెలకుంది. ఇరాన్ పాలకులు మూర్ఖులని, వారితో సీజ్‌ఫైర్ టైమ్ వేస్ట్ అని తీవ్రస్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. హర్మూజ్ జల సంధిలో నౌకలపై కాల్పుల ఘటనతో ఇరాన్ తీర రేవులపై అమెరికా విరుచుకుపడింది. దీంతో ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది.ఇరాన్‌తో తాత్కాలిక అవగాహన ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాత్కాలిక శాంతి ఒప్పందం 'ముగిసిపోయిందని' ట్రంప్ ప్రకటించారు. అయితే, చర్చలు కొనసాగింపునకు మాత్రం పేర్కొన్నారు.

## 45 లక్షల చోరీ కేసులో కుషాయిగూడ పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు

- ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు నత్తనడకన.?
- దొంగల కన్నా ఫిర్యాదుదారులపైనే ప్రశ్నల వర్షం
-సీసీటీవీ ఫుటేజ్‌లు ఉన్నా ముందుకు సాగని విచారణపై బాధితుల ఆవేదన
- సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు





FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Malkajgiri P.S. Kushaiguda Year 2026 FIR No. 480/2026 Date 27-06-2026
2. Acts & Section(s): 305(a) BNS
3. a) Occurrence of Offence: Day Thursday Date & Time From 24-06-2026 08:00:00
Date & Time To 25-06-2026 18:30:00 Prior To Time Period 1
b) Information Received at P.S.: Date & Time 27-06-2026 20:00:00
General Diary Reference: Entry No 36 Date & Time 27-06-2026 20:00:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 2 kms, South Beat No. 1
b) Address Place At H.No. 1-2-28/1, Tirumala Nagar Area/Mandal Uppal Street/Village
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Sri. Nandra Sai Mahesh
b) Father's /Husband's Name Satyanarayana
c) Date/Year of Birth Age 26 Years
d) Nationality India e) Caste Reddy
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Mobile No. 9493919232
h) Address House No HB Colony, Moula Ali Area/Mandal Uppal Street/Village
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Varalakshmi
b) Father's /Husband's Name

హైదరాబాద్,జులై,8,మెదక్ టుడే న్యూస్:( స్టేట్ బ్యూరో)

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు రూ. 45 లక్షల చోరీ జరిగిన కేసు దర్యాప్తు తీరుపై బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 26వ తేదీన చోరీ జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌లను కూడా అందజేశారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, అసలు నిందితులను గుర్తించి సొమ్ము రికవరీ చేసే దిశగా దర్యాప్తు అసలు ముందుకు సాగడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.బాధితుల వివరాల ప్రకారం డిటెక్టివ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్‌లు చోరీకి పాల్పడిన వారిపై దృష్టి పెట్టకుండా, ఫిర్యాదుదారులనే పదేపదే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఇంత డబ్బు మీకు ఎలా వచ్చింది.? అనే ప్రశ్నలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాటికి సంబంధించిన ఆధారాలు సైతం చూపించామని అయినా పదేపదే దానికోసమే మాట్లాడుతూరని బాధితులు పేర్కొంటున్నారు. చోరీ జరిగిన డబ్బును రికవరీ చేయడం, నిందితులను గుర్తించడం వంటి ప్రాథమిక దర్యాప్తు అంశాలను పక్కనబెట్టి, ఫిర్యాదుదారులనే అనుమానితుల్లా ప్రశ్నించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.ఫిర్యాదు చేసిన లహరి, మహేష్ అనే వ్యక్తిని పోలీస్ స్టేషన్‌లో దుర్భాషలాడడమే కాకుండా దాడి చేసినట్లు కూడా బాధితులు ఆరోపిస్తున్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్తే బాధితులకు ఇలానే చేస్తారా అని బోరున విలపిస్తున్నారు. మరో బాధితురాలు లహరి, రూ. 45 లక్షలు పోయాయన్న ఆవేదనతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సీసీటీవీ ఫుటేజ్‌లలో అనుమానితుల కదలికలు ఉన్నప్పటికీ, వారిని శాస్త్రీయ పద్ధతుల్లో విచారించి సొమ్ము రికవరీ చేసే దిశగా కనీస చర్యలు కనిపించడం లేదని బాధితులు వాపోతున్నారు. "నిందితులు తామే చోరీ చేశామని ఒప్పుకోవడం లేదని, అందుకే రికవరీ చేయలేము" అని పోలీసులే చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని వారు పేర్కొంటున్నారు. నేరాన్ని ఛేదించడం పోలీసుల బాధ్యతే తప్ప, నిందితులు స్వయంగా ఒప్పుకుంటేనే కేసు పరిష్కారం అవుతుందా అని ప్రశ్నిస్తున్నారు. న్యాయపరంగా చూస్తే, చోరీ జరిగిన కేసులో ముందుగా నిందితులను గుర్తించడం, సాక్ష్యాధారాల ఆధారంగా దర్యాప్తు పూర్తి చేయడం, దొంగిలించిన సొమ్మును స్వాధీనం చేసుకోవడం పోలీసుల విధి. అనంతరం ఆ సొమ్ముపై చట్టబద్ధమైన యాజమాన్యాన్ని నిర్ధారించి సంబంధిత ప్రక్రియ ద్వారా బాధితులకు అప్పగించడం జరుగుతుంది. అయితే ఈ ప్రక్రియను పక్కనబెట్టి, ఫిర్యాదుదారులనే పదేపదే విచారించడం వెనుక సీఐ వెంకటేశ్వర్లు ఉద్దేశం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారంపై సీఐ వెంకటేశ్వర్లను వివరణ కోరగా, "సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కొందరిని ప్రశ్నించాం. అయితే వారు డబ్బు తీసుకున్నట్లు ఒప్పుకోవడం లేదు. అందువల్ల రికవరీ సాధ్యం కావడం లేదు" అని చెప్పినట్లు బాధితులు తెలిపారు. బాధ్యతాయుతమైన పోలీసు అధికారి నుంచి ఇటువంటి సమాధానాలు రావడం ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉన్నత అధికారులేమో పోలీసు వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలి. ప్రజల సమస్యలు ఎలా తీర్చాలి అని ప్రయత్నిస్తుంటే కిందిస్థాయి అధికారుల తీరు ఇలా ఉండడంతో ప్రజలు పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. రూ. 45 లక్షలు అనేది భారీ చోరీకి సంబంధించిన ఫిర్యాదు కాబట్టి ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యేక శ్రద్ధతో కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని, సీసీటీవీ ఫుటేజ్‌లు, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి రూ. 45 లక్షల సొమ్మును రికవరీ చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు ఉప్పల్ జోన్ డీసీపీ, మల్కాజ్గిరి పోలీసు కమిషనర్‌ను కోరుతున్నారు.

# కూల్చారం పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ

**మెదక్ జిల్లా ఎస్పీ, డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**







**మెదక్ జులై 8 (మెదక్ టుడే న్యూస్):**
బుధవారం నాడు కూల్చారం పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి, పోలీసు సిబ్బంది కిట్‌ను పరిశీలించారు. కిట్ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మహిళా కానిస్టేబుల్ శ్రీలేఖను రివార్డుతో అభినందించారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఎఫ్ఐఆర్‌ల నమోదు, స్టేషన్ డైరీలు, రౌడీ, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్, ఈ–సాక్ష్య నమోదు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సూచించారు. వ్యాపార సంస్థలు, దుకాణాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని చెప్పారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణతో పాటు సిబ్బంది వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఎస్ఐ అహ్మద్ మొహినొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# వడియారంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనీసుద్దీన్ పర్యటన





**చేగుంట, జూలై 08 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం గ్రామ పంచాయతీ, పీహెచ్‌సీ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహమ్మద్ ఖాజా అనీసుద్దీన్ బుధవారం పర్యటించారు. గ్రామంలోని డ్రైనేజీలు, నిల్వ ఉన్న మురుగునీటిని పరిశీలించిన ఆయన, దోమల నివారణకు గాను నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని సూచించారు. అనంతరం ప్రజలకు, విద్యార్థులకు దోమల నివారణ కరపత్రాలను పంపిణీ చేసి, ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాయి కుమార్ గౌడ్,ఉపసర్పంచ్ నాగరాజు, పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో 'ఆర్ ఆర్ కె' ముందడుగు: వెయ్యిమందికి నిత్యావసరాల పంపిణీ.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!







**రామచంద్రపురం, జూలై 08 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో ఆర్.ఆర్.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫౌండేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న తన జన్మదిన వేడుకల సందర్భంగా సుమారు 1000 మంది పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ, కేవలం ఒక రోజు కార్యక్రమాలకే పరిమితం కాకుండా, గత 100 రోజులుగా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాలను పంచుకుంటున్నామని తెలిపారు. "మా ప్రతి అడుగు ప్రజల సంక్షేమం కోసమే. డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఇంటింటికి తిరిగి, వారి సమస్యలను స్వయంగా వింటూ ఒక డైరీలో నమోదు చేసుకున్నాం. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నాం" అని ఆమె స్పష్టం చే శారు ప్రజా సమస్యలే మా మేనిఫెస్టో:"రామచంద్రపురం డివిజన్ ప్రజ ల ఆశీర్వాదంతో ఈసారి కార్పొరేటర్ టికెట్ లభిస్తే, అం దరికీ అండగా నిలుస్తూ సేవ చేయడంలో మేము ఎప్పుడూ ముందుంటాం. కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు మావి కావు, ప్రజల నుంచి సేకరించిన సమస్యలతో రూపొందించిన 'ప్రజా ప్రణాళిక' మాది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కేసీ ఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహి పాల్ రెడ్డిల మార్గదర్శకత్వంలో, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉండి సేవ చేయడమే తమ ఏకైక లక్ష్యమని లక్ష్మీ ప్రసన్న పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతిని ధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**- చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్**




**చేగుంట జూలై 08మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణ లోని గాంధీ చౌరస్తా వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్,పట్టణ సంద్రుగు సతీష్,జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ముజామిల్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్, పట్టణ ఉపసర్పంచ్ రఫీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ లక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంతోష్,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# ఏ వి ఆర్ జర్నలిస్టుని పరామర్శించిన చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ



**చేగుంట జూన్ 8 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం చేగుంట గ్రామానికి చెందిన ఏ వి ఆర్ (ఎలక్ట్రానిక్ మీడియా) జర్నలిస్టు రవీందర్ నీ పరామర్శించిన చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ జర్నలిస్టు రవీందర్ గత కొద్ది రోజుల క్రితం కాలుకు ఇన్ఫెక్షన్ అయ్యిది, వారం క్రితం కాలుకి సర్జరీ అయింది విషయం తెలుసుకున్న చేగుంట ఉపసర్పంచ్ రఫీ అతని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. మీరు ఏమి బాధపడకండి తొందరగానే భాగవుతారు అని అన్నారు. మీరు ఏమి బాధపడకండి అని ధైర్యం చెప్పినాడు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫీ తో పాటు, రుక్మాపూర్ ఉపసర్పంచ్ కొలుపుల రామస్వామి, అయిత రఘు రాములు, నడిగొప్ప నాగార్జున, సోమ ప్రవీణ్, స్టాలిన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# రామచంద్రాపురం: బీరంగూడ కమాన్ వద్ద వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు





**రామచంద్రాపురం, జూలై 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బీరంగూడ కమాన్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీరంగూడ కమాన్ వద్ద ఉన్న మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. "ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, పేదల అభ్యున్నతి కోసం ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారు" అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు వైఎస్సార్ అని గుర్తు చేశారు.సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా వైఎస్సార్ పాలన సాగిందని, ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహానేత ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వారు ఉద్ఘాటించారు. జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకూరి వెంకటేశ్వర్లు, భార్గవ్, వెంకట్రావు, రమేష్, వంశీ, గోపి, కృష్ణారావు, నాగరాజు, అనిల్, అంకమ్మరావు, మహేంద్ర, రమణారెడ్డి, వెంకటయ్య, సదాశివం, పవన్ కుమార్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం వద్ద కంకులు అమ్ముతూ జీవన పోరాటం



**చేగుంట, జూలై 08 మెదక్ టుడే న్యూస్** చేగుంట పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గొడుగుపల్లి గ్రామానికి చెందిన నర్సవ్వ అనే వృద్ధురాలు నిరుపేదరికంతో మొక్కజొన్న కంకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. భర్త చనిపోవడంతో ఒంటరిదైన ఆమె, కుటుంబ పోషణ కోసం రోడ్డు పక్కన మక్క బుట్టలు కాలుస్తూ బతుకుదెరువు వెతుక్కుంటోంది. ఆమెకు ఒక కూతురు ఉండగా, ఆమె కూడా మక్క బుట్టలు అమ్ముకుంటూనే జీవితాన్ని నెట్టుకొస్తోంది. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబం నిత్యం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. చేగుంట గాంధీ విగ్రహం వైపు వచ్చే ప్రజలు, వాహనదారులు ఎవరైనా చిన్న చిన్న తినుబండారాలు కొనాలనుకుంటే.ఈ నిరుపేద తల్లి, కూతుళ్ల దగ్గరే కొనుగోలు చేసి వీరికి ఆర్థికంగా కొద్దిగా సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. మనమిచ్చే చిన్న ప్రోత్సాహం వారి కుటుంబానికి పెద్ద కొండంత అండగా నిలుస్తుందని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గుండెపోటుతో ఐటీసీ కార్మికుడు మృతి

**బూర్గంపహాడ్, జూలై 08 :** గుండెపోటుతో ఐటీసీ కార్మికుడు మృతి చెందిన సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక ముత్యాలమ్మపేటకు చెందిన వరికూటి నరసింహారావు (37) ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో మెకానికల్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీ విధుల్లో భాగంగా జనరల్ షిఫ్ట్‌నకు వెళ్లిన నర్సింహారావు లంచ్ అవర్‌లో పంచ్ కొట్టి బయటకు వచ్చాడు. ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఛాతిలో నొప్పి వస్తుండడంతో సమీపంలోని ఆర్ఎంపీ వద్దకు వెళ్లే ప్రయత్నం చేశాడు.అక్కడ కుప్పకూలి పోవడంతో అక్కడున్న వారు హుటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నరసింహారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యుఅక్కడున్న వారు హుటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి ్యలు నర్సింహారావు మృతదేహంతో ఐటీసీ గేటు వద్ద ఆందోళనకు దిగారు. జనరల్ షిఫ్ట్‌నకు వెళ్లిన తన భర్త మృతికి యాజమాన్యం తగిన పరిహారం చెల్లించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆందోళన చేయడంతో యూనియన్ నాయకులు అక్కడకు చేరుకుని ఐటీసీ యాజమాన్యంతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు

## భూభారతి చట్టం వల్ల రైతులకు అద్భుత ప్రయోజనాలు కలవని ఈ ప్రక్రియ మెదక్ జిల్లాలో అత్యంత పారదర్శకంగా జరగాలని

**- భూభారతి సభ్యుడు భూమి సునీల్ కుమార్ స్పష్టతనిచ్చారు.**

మెదక్,జూలై,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)



మెదక్ జిల్లాలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ సంబంధిత ఆర్డీవోలు తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లకుభూభారతి చట్టంపై సుదీర్ఘంగా భూభారతి సభ్యుడు సునీల్ కుమార్



అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ వివాదాలకు చెక్ పెట్టేందుకు, రైతులకు పారదర్శక సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వే ప్రక్రియపైరెవెన్యూ యంత్రాంగం సుదీర్ఘ అవగాహన అవసరమని స్పష్టం చేశారు రైతుల భాగస్వామ్యంతో : రీసర్వే సమయంలో రైతులు తమ భూములను చూపించి, హద్దురాళ్ళు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో భూ తగాదాలు రాకుండా నివారించవచ్చు. అని చెప్పారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో (రోవర్స్) ప్రతి భూమి యొక్క సరిహద్దులను పక్కాగా నమోదు చేసి డిజిటల్ మ్యాపింగ్ చేస్తున్నట్లు వివరించారు.పేర్ల తప్పులు, విస్తీర్ణం తేడాలు, మరియు వివాదాలను పరిష్కరించి, భూమి రికార్డులను పారదర్శకంగా భూభారతి పోర్టర్ లో అందుబాటులో ఉంచుతున్నామన్నారు.భూభారతి చట్టం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు మరియు సర్వే ప్రాముఖ్యత గురించి చట్టాలపై సుదీర్ఘ జిల్లాలో రీ సర్వే ప్రక్రియ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## టెండర్ లో కోడ్ చేసిన అంతే నాణ్యత గల వస్తువులు సరఫరాకు ఏజెన్సీలు

**- నిబంధనలు తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ నగేష్.**




మెదక్,జూలై,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా గిరిజన సంక్షేమ , గురుకుల పాఠశాలలు కళాశాలలో మరియు హాస్టళ్లలో నాణ్యమైన కూరగాయలు, కోడిగుడ్ల సరఫరా కోసం అదనపు కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో టెండర్ల కమిటీ ఆధ్వర్యంలో కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్, సరఫరాకు పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ అర్హులైన సరఫరాదారులు/ఏజెన్సీలను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు సేవా దృక్పథం తో టెండర్లలో కోడ్ చేసిన నిబంధనల మేరకు అంతే నాణ్యత గల కూరగాయలు ,కోడిగుడ్లు , చికెన్ అందించాలన్నారు. నిబంధనలను పాటించని ఏజెన్సీ లపై కఠిన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ టెండర్ల ప్రక్రియ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, గిరిజన సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించాలి

**- అర్హులను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కా ఇళ్లు మంజూరు చేయాలి**
**- రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్,జూలై,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులైన నిరుపేదలకు పక్కా ఇళ్లు అందేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోరెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై ప్రక్రియపై హౌసింగ్ పీడీతో కలిసి కలెక్టర్ ప్రతిమసింగ్ గూగుల్ మీ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ." ఒండవ విడతకిసంబంధించి.గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ అర్హులను ఎంపిక చేయాలని తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా 78 మంది మండల గెజిటెడ్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని మొబైల్ యాప్ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉండి గుడిసెల్లో నివాసం ఉండే వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఎలాంటి అనర్హులు లబ్ధి పొందకుండా, పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, గ్రౌండింగ్, స్లాబ్, రూఫ్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు.మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తూ గ్రౌండింగ్, బేస్మెంట్, రూఫ్ దశల వారీగా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించేలా సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.నిజమైన పేదలందరికీ గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాణిక్యం, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్స్ , మండల గెజిటెడ్ అధికారులు డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# "వైఎస్ఆర్ ఆశయాల వారధిగా సీఎం రేవంత్ పాలన: తెల్లాపూర్‌లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు"





రామచంద్రపురం, జూలై 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సి. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ… "మహనీయుడు, ప్రజానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశ చరిత్రలో నిలిచిపోతాయి. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన 'ఆరోగ్యశ్రీ', రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు లక్షలాది మంది పేద కుటుంబాలకు వెలుగునిచ్చాయి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్ (రింగ్ రోడ్) వంటి భారీ ప్రాజెక్టులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిది" అని కొనియాడారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా అదే బాటలో పయనిస్తూ, వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారని వారు ప్రశంసించారు. పేద ప్రజలకు మేలు చేసే పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ చూపిన ప్రజా సేవ మార్గంలోనే తాము కూడా నడుస్తామని వారు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సి. ప్రభాకర్ రెడ్డితో పాటు నవారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ భరత్, జావీద్, సుధాకర్ రెడ్డి, ధరణి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, యాది లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్ ఆశయాలు: అమీన్‌పూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి

రామచంద్రపురం, జూలై 08: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని ఘనంగా జరిగాయి. బీరంగూడ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవనే పరమావధిగా భావించిన అరుదైన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. "2003లో చేపట్టిన చారిత్రాత్మక ప్రజాప్రస్థానం ద్వారా ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన మహానేత, అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ వంటి విప్లవాత్మక పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారు" అని అన్నారు. నేటి రాజకీయాలకు ఆయన పాలన ఆదర్శంఇందిరమ్మ ఇళ్లు,



జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధికి వైఎస్సార్ బాటలు వేశారని శశిధర్ రెడ్డి గుర్తుచేశారు. పదవులు శాశ్వతం కాకపోయినా, ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతమని, అందుకే నేటికీ ఆయనను ప్రజలు ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. మహానేత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, మెంబర్ మల్లేష్ యాదవ్, నాయకులు మహేష్, చుక్క రెడ్డి, కృష్ణ యాదవ్, సురేష్ నాయక్, మస్తాన్ నాయుడు, గోవిందు, రమేష్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో లోపాలు సరిదిద్దాలి: బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బలరాం



పటాన్‌చెరు జూలై 08:(మెదక్ టుడే)న్యూస్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదని, దీనివల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై పలు సూచనలు చేశారు.ప్రధాన డిమాండ్లు, సూచనలు:అవగాహన కల్పించాలి: ఎస్ఐఆర్, ఎన్యూమరేషన్ దరఖాస్తుల నింపే విధానంపై ప్రజలకు అవగాహన లోపించిందని, ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఓటరు జాబితాల ప్రదర్శన: ప్రతి బూత్ పరిధిలో పాత ఓటరు జాబితాలను పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలని, తద్వారా ఓటర్లు తమ వివరాలను సులభంగా సరిచూసుకొని దరఖాస్తులను సరిగ్గా నింపే అవకాశం ఉంటుందని సూచించారు.అదనపు సిబ్బంది నియామకం: ప్రస్తుతం ఉన్న బూత్ లెవల్ ఆఫీసర్ కు అదనంగా మరో అధికారిని నియమించాలని బలరాం కోరారు. దరఖాస్తులను ప్రజల చేత కాకుండా, ప్రభుత్వ సిబ్బందే నేరుగా నింపేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం: దరఖాస్తులు నింపే క్రమంలో అవగాహన లేక ప్రజలు పొరపాట్లు చేసే అవకాశం ఉందని, దీనివల్ల నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తేనే ఈ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలవుతుందని బలరాం అభిప్రాయపడ్డారు.

# నిధులు మంజూరైనా బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదు.

**చిగురుమామిడి, జులై 8 :** ఇరు గ్రామాల రైతులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టకపోవడం పట్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో రైతులు రేకొండ గ్రామ శివారులోని ఎగ్లాస్ పూర్ రోడ్డుకు బ్రిడ్జి మంజూరు అయిన ప్రదేశంలో బుధవారం రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఆగస్టు 2023లో అప్పటి ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ రేకొండ నుండి ఎగ్లాస్ పూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంతోపాటు బ్రిడ్జి ఏర్పాటుకు 2.10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినప్పటికీ, అనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టకపోవడంలో అంతర్యం ఏంటని అంజయ్య ప్రశ్నించారు. వచ్చిన నిధులను వేరే పనులకు వినియోగించుకున్నారని ఆరోపించారు. పలుమార్లు స్థానిక మంత్రి దృష్టికి తీసుకు పోవడం జరిగిందన్నారు. వర్షాకాలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. బ్రిడ్జి



నిర్మించకపోవడంతో వర్షపు నీటితో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులను మంజూరు చేసి పనులు చేపట్టాలని వారు కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, రైతులు వర్ణ వెంకటరెడ్డి, కల్వల సంపత్ రెడ్డి,ఏరుకొండ తిరుపతి, గాదెపాక నారాయణ, దర్శనం చక్రపాణి, బిళ్ళ సంపత్ రెడ్డి, ఏరుకొండ వెంకటయ్య, పోరండ్ల లక్ష్మారెడ్డి, బిల్ల రవీందర్ రెడ్డి, జున్నూరి కుమార్, ఏరుకొండ తిరుపతి, జున్నూరి రవి, చెంచల పోచయ్య పాల్గొన్నారు.

# స్పష్టత, ఆత్మవిశ్వాసాలతో విజయం తథ్యం

**- ప్రాంగణ నియామకాల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థులకు టీఎంసీజీ డైరెక్టర్ మార్గదర్శనం**







**పటాన్‌చెరు జూలై 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హెచ్ఆర్ ఇంటర్వ్యూలో విజయం సాధించడం అంటే పరిపూర్ణమైన సమాధానాలు ఇవ్వడం కాదని, స్పష్టత, ఆత్మ విశ్వాసం, లక్ష్యంతో స్పందించడమేనని శిక్షణ, మార్గదర్శకత్వం, కెరీర్ గైడెన్స్ (టీఎంసీజీ) సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 2027 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల కోసం 'హెచ్ఆర్ ఇంటర్వ్యూ ప్రశ్నలపై పట్టు సాధించడం' అనే అంశంపై బుధవారం ఆమె కెరీర్ కు సిద్ధం చేసే కార్యక్రమాన్ని ఆన్ లైన్లో నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలోని టీఎంసీజీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి డాక్టర్ మాథ్యూ మాట్లాడుతూ, ఒక బలమైన రెస్యూమే ఇంటర్వ్యూ అవకాశాన్ని కల్పించగలిగినప్పటికీ, ఒక అభ్యర్థికి తుది ఉద్యోగ ఆఫర్ లభిస్తుందా, లేదా అనేది తరచుగా హెచ్ఆర్ రౌండే నిర్ణయిస్తుందని ఆమె పేర్కొన్నారు. హెచ్ఆర్ ఇంటర్వ్యూల సమయంలో రిక్రూటర్లు నిజంగా ఏమి చూస్తారో అర్థం చేసుకోవడంలో విద్యార్థులకు సహాయపడటంపై ఈ ముఖాముఖి కార్యక్రమం దృష్టి సారించింది. ఇందులో సమర్థవంతమైన స్వీయ పరిచయాలు, బలాలు, బలహీనతలు, విజయాలు, కెరీర్ లక్ష్యాలపై సాధారణంగా అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చే వ్యూహాలు, ఆత్మవిశ్వాసంతో మాట్లాడే పద్ధతులు, ఇంటర్వ్యూ పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేసే సాధారణ తప్పుల వంటి అంశాలను చర్చించారు.విద్యార్థులు తమ స్వభావానికి అనుగుణంగా సహజ సిద్ధంగా వ్యవహరించాలని, తమ ఆకాంక్షలను సమర్థవంతంగా వ్యక్తీకరించాలని, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని డాక్టర్ మాథ్యూ ప్రోత్సహించారు. సాంకేతిక నైపుణ్యం అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని, అయితే సంభాషణా నైపుణ్యాలు, సరైన వైఖరి అభ్యర్థులకు వాటిని దక్కించుకోవడంలో సహాయపడతాయని ఆమె పునరుద్ఘాటించారు.ఈ సెషన్ ఆసక్తికరమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిసింది. దీనిలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, నియామక ప్రక్రియపై ఆచరణాత్మక అవగాహన పొందారు. ఈ కార్యక్రమం తమ ఇంటర్వ్యూ సన్నద్ధతను మెరుగుపరిచినందుకు, రాబోయే ప్రాంగణ నియామకాల కోసం ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేసినందుకు, ఇందులో పాల్గొన్న విద్యార్థులు కృతజ్ఞతలను తెలియజేశారు.

# రికార్డుల నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- డీసీఆర్బీ విభాగాన్ని తనిఖీ చేసిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్**



**మెదక్,జులై,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్బీ) విభాగాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీఆర్బీలో నిర్వహిస్తున్న రికార్డులు, నేరాలకు సంబంధించిన డేటా, పెండింగ్ అంశాలు, కేసుల వివరాలు, సీసీటీఎన్ఎస్ నమోదు, ఈ–సాక్ష్య రికార్డులు, వారెంట్ల అమలు, రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్ల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చే సమాచారాన్ని సకాలంలో నమోదు చేసి ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పోలీస్ స్టేషన్లతో సమన్వయాన్ని మరింత పెంచాలని సూచించారు.అలాగే, డీసీఆర్బీ పరిధిలోని అవసరమైన రికార్డులు, సమాచారాన్ని స్టేట్ రికార్డ్స్ బ్యూరో (ర్ఘ్వ =వఱశీతీం దీబతీమ్ఖబ – ూ=దీ)కు సకాలంలో పంపించాలని సిబ్బందిని ఆదేశించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ నేరాల విశ్లేషణ, రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాలని, విధుల నిర్వహణలో క్రమశిక్షణ, జవాబుదారీతనం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు ఎస్పీ సూచించారు.ఈ తనిఖీలో డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్‌తో పాటు డీసీఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం.

**- శిథిలావస్థలో పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి.!**
**- కూలిపోతుందేమోనన్న భయంతో రోగులు..**
**- ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.**
**- కొత్త భవనం, నిర్వహించాలని ప్రజలవిజ్ఞప్తి.**
**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినంత వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి.**






**పాపన్నపేట,జూలై,8,మెదక్ టుడేన్యూస్:**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన పాపన్నపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) ప్రస్తుతం శిథిలావస్థలోకి చేరి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ క్షణంలో పైకప్పు పెచ్చులు ఊడిపడి ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోకి అడుగుపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.ఆసుపత్రి భవనం గోడలన్నీ పగుళ్లతో నిండిపోయాయి. పైకప్పు పూర్తిగా దెబ్బతిని వర్షం పడిన ప్రతిసారి నీరు కారుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. చికిత్స కోసం వచ్చే గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులు ఆసుపత్రిలోనే భయపడే పరిస్థితి ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు, దుర్వాసన పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా నెలకొంది. ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆసుపత్రే మరోవైపు ఆరోగ్య సమస్యలకు కేంద్రంగా మారుతోందని గ్రామస్తులు అంటున్నారు. ఇద్దరు వైద్యులు ఉండాల్సిన ఈ ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఒక్క వైద్యుడే సేవలందిస్తున్నారు. నర్సింగ్, ఇతర సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉంది. తక్కువ మంది సిబ్బందితో వేలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం కష్టసాధ్యంగా మారిందని తెలుస్తోంది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్నారు.స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రధాన డిమాండ్లుపాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే కొత్త భవనం నిర్మించాలి. శిథిలావస్థలో ఉన్న ప్రస్తుత భవనాన్ని వినియోగం నుంచి తొలగించి రోగుల భద్రతకు చర్యలు తీసుకోవాలి.ఇద్దరు వైద్యుల తో పాటు అవసరమైన అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలి.రోగుల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కన్నతల్లిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు

**- జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధించిన జిల్లా న్యాయస్థానం**
**- శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్,జులై,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఈ కేసు వివరాల్లోకి వెళితే, టేక్మాల్ మండలం ఎల్పుగొండ గ్రామానికి చెందిన మోహన్ గారి సుదర్శన్ మద్యానికి బానిసై తరచూ తన భార్యను వేధించేవాడు. దీంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం సుదర్శన్ తన తల్లి సత్యమ్మ వద్దకు వెళ్లి డబ్బులు కావాలని మద్యం మత్తులో తరచూ గొడవపడుతూ, దుర్భాషలాడుతూ, దాడులకు పాల్పడేవాడు. అలాగే తన భార్యను తిరిగి తీసుకురావాలని తల్లితో తరచూ వివాదానికి దిగేవాడు.ఈ క్రమంలో 08-11-2025 అర్ధరాత్రి మద్యం మత్తులో తల్లితో మరోసారి గొడవపడి, కర్రతో ఆమె తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన సత్యమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి (ఐఓ) అల్లాదుర్గ్ సీఐ రేణుక శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాధారాలు సేకరించి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు.కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడు మోహన్ గారి సుదర్శన్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతమైన వాదనలు వినిపించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ కృష్ణ సమన్వయంతో పనిచేశారు.ఈ కేసులో తక్కువ సమయంలో దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు లైజన్ అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధిపరిచే దిశగా డి పీ ఆర్ రూపొందించాలి.

**- పర్యాటకులు. మెచ్చే చారిత్రాత్మక ప్రదేశాలకు నిలయం మెదక్**
**- రాష్ట్ర పర్యాటక శాఖ విడుదల చేసే నిధులతో మెదక్ టూరిజం సర్క్యూట్ కావడం తథ్యం**





**మెదక్,జూలై,8,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
వడివడిగా అభివృద్ధి పనులు జరిగేలా పక్కా ప్రణాళికతో అధికారుల సమన్వయంతో పర్యాటక రంగ అభివృద్ధికి
విశేష కృషి,జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధిపరిచే దిశగా డి పీ ఆర్ రూపొందించాలని పర్యాటకులకు మెచ్చే టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసే దిశగా ఒడి ఒడిగా అభివృద్ధి పనులు జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర టూరిజం శాఖ, జిల్లాలో వివిధ శాఖల అధికారులతో పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మెదక్ జిల్లాలో పురావస్తు సంపద పరిరక్షణ, పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, అధికారతో సమీక్షించారు. పురావస్తు సంపద భద్రత, శాస్త్రీయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధి ఇటీవల టూరిజం శాఖ ద్వారా మంజూరు చేసిన 07 కోట్ల రూపాయల వ్యయంతో కాటేజీల నిర్మాణం చేపట్టాల్సిన పనులపై టెంపుల్ మాస్టర్ ప్లాన్ అధికారులతో చర్చించి , సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఆలయ చారిత్రక, పర్యాటక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మెదక్ ఖిలా, పోచారం డ్యామ్, బారాకమాన్, గోల్ బంగ్లా, మిగతా చారిత్రాత్మక ప్రదేశాలు ప్రస్తుతం చేపట్టాల్సిన అభివృద్ధి, పరిరక్షణ పనుల డిపిఆర్ రూపొందించి తద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పురావస్తు, పర్యాటక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలోని చారిత్రక, వారసత్వ ప్రదేశాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.కిలాకోట అభివృద్ధికి 57 లక్షల రూపాయలు, అలాగే ఏడుపాయల టెంపుల్ కాటేజి నిర్మాణాలకు ఏడు కోట్ల రూపాయలు రాష్ట్ర టూరిజం శాఖ మంజూరు చేసిన విషయం మనందరికీ తెలిసిన విషయమైతే పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించే విధంగా టూరిజం శాఖ, ఇతర శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమస్యలను నివృత్తి చేసుకుంటూ ప్రజలను మమేకం చేస్తూ పర్యాటకులకు మెచ్చే విధంగా మెదక్ ను టూరిజం సర్క్యూట్ రూపొందించి రాష్ట్రంలోనే మెదక్ ను టూరిజం సర్క్యూట్ తల మానికంగా తయారుచేసి ముందు వరుసలో ఉంచేందుకు పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ ,తెలంగాణ టూరిజం ప్రతినిధులు రామకృష్ణ, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఈ. ఈ శ్రీశైలం, కన్సల్టెన్సీలు అమృత, జిల్లా అధికారులు డీఎఫ్ఓ జోజి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఏడుపాయల టెంపుల్ ఈవో వీరేశం, సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న ఆరుగురు అరెస్టు.

**పాపన్నపేట,జూలై,8,(మెదక్ టుడే న్యూస్)**
మండల పరిధి నార్సింగి శివారులోని సేవాలాల్ ఆలయ సమీపంలో జూదం ఆడుతున్న ఆరుగురిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం వివరాలు.మండల పరిధి నార్సింగి శివారులోని సేవాలాల్ ఆలయ సమీపంలో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా జూదం ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.5,450నగదు, ఆరు ఫోన్లు, ఐదు బైక్ లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..